



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
ఏప్రిల్ 27, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-





## అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ
నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం
పెట్టుబడులను ఆకర్శించేలా కార్యక్రమాలు
భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సింఎం రేవంత్
విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం
యువత రాజకీయాల్లోకి రావాలి
అప్పడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది
భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్
రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలికిన సింఎం తదితరులు

2లో


## నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ రజతోత్సవ వేడుక



భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు
25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా
కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి
కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కెటిఆర్
గులాబీమయమైన ఓరుగల్లు
రజతోత్సవ సభకు సిద్ధమైన ఎల్కతుర్తి
భారీగా ఏర్పాట్లు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

**హైదరాబాద్:** వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బొ÷-కబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమితం అయ్యారు. ఈక్రమంలో

మిగతా 2లో



## యువతకు ఉపాధి అవకాశాలు పైపైకి

15వ విడత రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోదీ వ్యాఖ్య
51వేల మందికి నియామక పత్రాల జారీ

న్యూఢిల్లీ: దేశ యువతకు ఉపాధి అవకాశాలు ప్రతిఏటా పెరిగేలా తమ ప్రభుత్వం విధానపర నిర్ణయాలు అమలు చేస్తోందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. 15వ విడత రోజ్‌గార్ మేళలో భాగంగా శనివారం దేశవ్యాప్తంగా వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో కొత్తగా ఉద్యోగాలు పొందిన 51,000 మందికి నియామక పత్రాలను మోదీ వర్చు వల్‌గా అందజేసి ప్రసంగించారు. "అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ కొనసాగుతోందని అం తర్జాతీయ





## 'ప్రైవేట్'కు ఇచ్చే అధికారం కలెక్టర్‌కు లేదు

వివాదాన్ని తేల్చే అధికారం సివిల్ కోర్టుదే..
కొండకల్ భూ వివాదంలో హైకోర్టు వ్యాఖ్యలు




## అపార్థం చేసుకోవద్దు.. రాజకీయాల్లోకి రండి

ప్రపంచ యువతకు భారత్ సమ్మిట్ పిలుపు
రాజకీయాల విషయంలో యువత సానుకూల నిర్ణయం తీసుకోవాలి
అసమానత, వృద్ధిలో అస్థిరత తదితర అంశాలపై దృష్టిపెట్టాలి
సమాజ భవిష్యత్తుకు పునాదులు వేయాలి
తొలిరోజు సదస్సులో కీలక అభిప్రాయాలు వెలువరించిన వక్తలు




### వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

**విలేకరులుగా పనిచేయాలనుకుంటున్న వారికి ఇదే మా ఆహ్వానం**

హైదరాబాద్ కేంద్రంగా వెలువడుతున్న వార్తా మిర్రర్ తెలుగు డిజిటల్ దినపత్రికలో జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలవారిగా పనిచేయాలని ఆసక్తి ఉన్న విలేకరులకు ఇదే మా ఆహ్వానం

**గణేష్ సాగర్**
నెట్ వర్క్ ఇంచార్జ్
Cell : 919908710655

## చంచల్‌గూడ జైలు ప్రధాన అధికారి నవాబ్ శివకుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

# స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేశ్ గౌడ్-జివ్వు శైలజ








హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : చంచల్ గూడ జైలు ప్రధాన అధికారి నవాబ్ శివకుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన. స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వెంకటగిరి ఇన్చార్జి జువ్వు శైలజ, పూర్ణ మీడియా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సి ఓ ఓ) కే నిఖిల్, రుషిత మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ సత్య గౌడ్, కలిసి మర్యాదపూర్వకంగా చంచల్గూడా ప్రధాన అధికారి నవాబ్ శివకుమార్ గౌడ్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ కళాశాల విద్యార్థినుల భద్రతకు సంబంధించి ప్రస్తుత ధోరణులు, ఎదురవుతున్న సవాళ్లు, అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరంపై విస్తృతంగా చర్చించారు. విద్యార్థులకు మరింత భద్రమైన విద్యా వాతావరణం అందించేందుకు ప్రభుత్వ, విద్యాసంస్థల సమన్వయం అత్యవసరమని తెలిపారు. భద్రత అంశంలో సమగ్ర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# యువతకు ఉపాధి అవకాశాలు పైపైకి

## 15వ విడత రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోదీ

## 51వేల మందికి నియామక పత్రాల జారీ



న్యూఢిల్లీ: దేశ యువతకు ఉపాధి అవకాశాలు ప్రతిఏటా పెరిగేలా తమ ప్రభుత్వం విధానపర నిర్ణయాలు అమలుచేస్తోందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. 15వ విడత రోజ్‌గార్ మేళలో భాగంగా శనివారం దేశవ్యాప్తంగా వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో కొత్తగా ఉద్యోగాలు పొందిన 51,000 మందికి నియామక పత్రాలను మోదీ వర్చువల్‌గా అందజేసి ప్రసంగించారు. "అత్యంత వేగంగా వృద్ధిచెందుతున్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ కొనసాగుతోందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ సైతం స్పష్టంచేసింది. దేశంలోని ప్రతి రంగంలోనూ ఉపాధి అవకాశాలు ఏటికేడు పెరుగుతూనే ఉంటాయి. ఆటోమొబైల్, ఫుట్‌వేర్ పరిశ్రమల్లో ఉత్పత్తి, ఎగుమతులు నూతన రికార్డులను నెలకొల్పాయి. ఈ రంగాలు నూతన ఉద్యోగాల కల్పన మరింత ఎక్కువైంది"అని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో పోలిస్తే ప్రస్తుతం ఎంతో మార్పులొచ్చాయని చెప్పారు. "2014 ఏడాది ముందువరకు నదీజలాల ద్వారా సరకు రవాణా 1.8 కోట్ల టన్నులు ఉండేది. ఇప్పుడు అది ఏకంగా 15.5 కోట్ల టన్నులకు పెరిగింది. నదీజల మార్గాలు గతంలో ఐదు ఉంటే ఇప్పుడవి 110కి పెరిగాయి. గతంలో 2,700 కిలోమీటర్ల పొడవునా రాకపోకలు జరిగేవి. ఇప్పుడు నదీజలాల్లో 5,000 కిలోమీటర్ల పొడవునా రాకపోకలు జరుగుతున్నాయి. ప్రతి రంగంలో మహిళల ప్రాతినిధ్యం పెరిగింది. ఈ ఏడాది యూపీఎస్‌సీ తుది ఫలితాల్లోనూ టాప్%-%5 ర్యాంకర్లలో ముగ్గురు మహిళలే. త్వరలో ముంబైలో జరగబోయే వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్(వేవ్స్) భారతీయ యువత తమ డిజిటల్ నైపుణ్యాలను అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించేందుకు ఒక చక్కటి అవకాశం"అని మోదీ అన్నారు.



## దయచేసి ఆ భూములను కాపాడండి


### సిఎం రేవంత్‌కు రేణూదేశాయ్ వినతి

కేంద్రీయ విశ్వవిద్యాలయం సమీపంలోని 400 ఎకరాల భూములపై హెచ్‌సీయూ, తెలంగాణ ప్రభుత్వం మధ్య వివాదం రోజు రోజుకు ముదురుతోంది. ఆ భూముల్లో ఎన్నో వన్యప్రాణులు జీవిస్తున్నాయి. అక్కడి భూమిలోని చెట్ల నరికివేతను ఆపాలని విద్యార్థులు గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. అలాగే మరోవైపు జంతువులు, పర్యావరణానికి ప్రమాదం తేవద్దంటూ పలువురు టాలీవుడ్ సెలబ్రెటీ-లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులకు మద్దతు తెలుపుతూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ లు చేస్తున్నారు. తాజాగా ఈ వివాదంపై సినీనటి రేణుదేశాయ్ స్పందిస్తూ ' తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వకంగా చేస్తున్న ఓ విన్నపం. నాకు రెండు రోజుల క్రితం ఐఈ÷ఖ భూముల వ్యవహారం గురించి తెలిసింది. అందుకు సంబంధించి కొన్ని విషయాలు కనుకున్నాను. రేవంత్ రెడ్డి గారు మీకు ఒక తల్లిగా రిక్వెస్ట్ చేస్తున్నాను, నాకు ఇప్పుడు 44సంవత్సరాలు రేపో మాపో చనిపోతాను. కానీ నా పిల్లలు అలాగే మన అందరి పిల్లలకు ఆక్సిజన్ అలాగే త్రాగునీరు కావాలి. అవును మాకు అభివృద్ధి కూడా కావలి, మాకు ఐటి పార్క్, భారీ భవనాలు, వరల్డ్ క్లాస్ సదుపాయాలు కావాలి. కానీ ఈ 400 ఎకరాల ప్రకృతిని, ఫారెస్ట్ ను ధ్వంసం చేయకుండా ఆపడానికి మీకు ఏదైనా అవకాశం ఉంటే వెంటనే ఆపేయండి. మీరు పరిపాలిస్తున్నఈ రాష్ట్ర సిటిజన్‌గా అడుగుతున్న ఎదో ఒకటి చేయండి. మన దగ్గర ఎన్నో ఇతర భూములు ఉన్నాయి. మీరందరు నాకంటే ఏంతో సీనియార్స్. మీకు నాకంటే ఏంతో అనుభవం ఉంది. ఒక తల్లిగా రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇందులో నా స్వార్థం లేదు. ప్లీజ్ ఒకసారి ఆలోచించండి. గతంలో జరిగిన అబివృద్ధి వలనే ఈ రోజు మనం ఇక్కడ ఉన్నాం. కానీ ఆ 400 ఎకరాలు దయచేసి వదిలేయండి. ఒక తల్లిగా అభ్యర్థిస్తున్నాను సదరు అధికారులు ఈ విషయంలో మరోసారి ఆలోచించండి.

# ఔదార్యంలో రతన్ టాటా టాప్

### ఆస్తిని అందరికి పంచిన తీరు అభినందనీయం

### వీలునామాలో ప్రకటించిన తీరుపై సర్వత్రా చర్చ



భారత దేశం ఉన్నంత కాలం రతన్ టాటా పేరు చిరస్మరణీయంగా ఉంటుంది. అంతటి సేవా గుణానికి ప్రతీక ఆయన అని వేరుగా చెప్పనక్కరలేదు. బతికుండగానే దేశం కోసం ఎన్నో త్యాగాలను చేశారు. ఎంతో సేవ చేశారు. దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందేందుకు అనేక చర్యలు తీసుకున్న పారిశ్రామికవేత్తగా పేరు గడించారు. గతేడాది చనిపోయిన రతన్ టాటా ఔదార్యం మరోసారి వెల్లడైంది. తన వీలునామాలో రూ. 3800 కోట్ల ఆస్తిని దాతృత్వానికి ఇచ్చారు. ఆస్తుల్లో సింహభాగాన్ని ఛారిటీలకు కేటాయించారు. మిగిలిన దానిని కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగులు, జంతువుకు చెందేలా వీలునామా రాశారు. రతన్ టాటాకు రూ. 10 వేల కోట్ల ఆస్తులు ఉండగా, రూ. 3800 కోట్లను దానధర్మాలకే వినియోగించారు. రతన్ టాటా గతేడాది అక్టోబర్ 9 మరణించారు. ఆయన వీలునామా తాజాగా వెలుగులోకి వచ్చింది. తన ఆస్తిలో చాలా ఎక్కువ భాగాన్ని రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్‌లకు కేటాయించారు. షేర్లు, ఇతర పెట్టుబడులు, ఆస్తులు దాతృత్వానికే చెందుతాయని వీలునామాలో పేర్కొన్నారు. బ్యాంకుల్లో ఫిక్స్డ్ డిపాజిట్లు-, స్టాక్స్ మొత్తం రూ. 800 కోట్లలో మూడోవంతును తన సవతి తల్లి కుమార్తెలైన షరీన్ జేజీబాయి, డియాన్నా జేజీబాయికి రాశారు. రూ. 800 కోట్లలో మూడో వంతును టాటా మాజీ ఉద్యోగి, అత్యంత ఆప్తుడైన మోహిని ఎం దత్తాకు ఇచ్చారు. తన ప్రాణ స్నేహితుడైన మోహ్లీ మిస్త్రీక్రి అలీబాగ్‌లో ఇంటిని, మూడు తుపాకులను ఇచ్చారు. తన పెంపుడు జంతువుల కోసం ఆయన రూ. 12 లక్షలు కేటాయించారు. తన వద్ద ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌గా పనిచేసిన శంతను నాయుడికి ఇచ్చిన ఎడ్యుకేషన్ లోన్‌ని మాఫీ చేశారు. పొరుగింటి వ్యక్తి జేక్ మాలైట్ కు ఇచ్చిన వడ్డీ లేని రుణాన్ని మాఫీ చేశారు. ఇదిలా ఉంటే తన వద్ద పనిచేసని వంటవాడిని కూడా రతన్ టాటా మరిచిపోలేదు. తనకు ఎప్పటి నుంచో వండిపెడుతున్న కుక్ రజన్ షాకు రూ. 1 కోటి ఇచ్చాడు. ఇంటి పనులు చేసే సుబ్బయ్యకు రూ. 66 లక్షలు, సెక్రటరీ డెల్నాజ్‌కి రూ. 10 లక్షలు ఇవ్వాలని వీలునామాలో పేర్కొన్నాడు. ఇప్పుడా వీలునామపై సర్వత్రా చర్చించుకుంటున్నారు. ఆయన ఔదార్యాన్ని శ్లాఘిస్తున్నారు.

### పాఠశాలల్లో కాలేజీలలో మీ పిల్లల్ని చక్కటి పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు శాయశక్తులా కష్టపడ్డారు. రాబోయే రెండు నెలలు, పిల్లలు తల్లితండ్రుల వద్ద గడుపుతారు. పిల్లల్ని తీర్చిద్దిడానికి కొన్ని ఉపయోగపడే విషయాలను మీతో పంచుకుంటారు..

## స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



రోజూ రెండు పూటలా వారితో కలిసి భోజనం చేయండి. వారికి రైతులు పడే కష్టాలను వివరించండి. ఎంత శ్రమిస్తే పంట చేతికి వస్తుందో తెలియచేయండి. పదార్థాలు వృధా చెయ్యకుండా వారికి తెలిసేలా చేయండి వాళ్ళు తిన్న భోజనం ప్లేటు ఎత్తడం, కడుక్కోవడం నేర్పించండి. వాళ్లకు శ్రమ విలువ తెలుస్తుంది. పని విలువ అర్థమౌతుంది. మన పని మనం చేసుకోవడం నామోషీ కాదని తెలుస్తుంది. పిల్లల్ని వంటింట్లోకి రానివ్వండి వాళ్ళ సలాడ్స్ వాళ్లనే చేసుకోనివ్వండి వంట విధానాన్ని నేర్పించండి వాళ్లు తినే తిండి పై అవగాహన వస్తుంది మీ ఇంటి చుట్టుపక్కల వారితో పరిచయం చేసుకోమనండి. వాళ్ళతో ఒక అనుబంధం ఏర్పడనివ్వండి అమ్మమ్మ, బామ్మ తాతగార్లతో కొన్నిరోజుల పాటు గడపనివ్వండి. పెద్దవారితో ఒక చక్కటి అనుబంధం ఏర్పడనివ్వండి. పెద్దవారి ప్రేమాభిమానాలు వారికి చాలా ఉపయోగపడతాయి మీ పిల్లల్ని మీరు పనిచేసే చోటుకు తీసుకెళ్లండి. మీరెంత కష్టపడి పనిచేయడమే కాదు, వారికి మీ కష్టార్జిత విలువ తెలుస్తుంది. వారం వారం జరిగే సంతకు తీసుకెళ్లండి. మీరు బ్యాంక్ కి వెళ్తే తీసుకెళ్లండి పోస్ట్ ఆఫీస్ కి తీసుకెళ్లండి, ముఖ్యంగా హాస్పిటల్ కి కూడా తీసుకెళ్లండి, జాతర ఉంటే చూపించండి జీవన విధానం తెలుస్తుంది వాళ్ళకి మొక్కలు నాటడం, మొక్కల సంరక్షణ లాంటి పనులు చేయించండి. పెరట్లో కానీ కుండీలలో కానీ విత్తనాలు నాటించండి. వాళ్లకు చెట్ల గురించి, వాటి ప్రాముఖ్యత గురించి తెలియచేయండి. చెట్లు, వృక్షాలు వారి జీవితంలో అంతర్భాగం అనే అవగాహన ఏర్పరచండి. మీ చిన్ననాటి అనుభవాలను వారికి తెలియచేయండి. మీ కుటుంబ చరిత్ర గురించి అవగాహన కల్పించండి. పిల్లలు సెలవులు పూర్తిగా ఇంట్లో ఉండకూడదు బయట అడుకోవాలి అని ప్రోత్సహించండి. పిల్లలకు ఆటల్లో గాయపడడం సహజం, అలాగే ఆటలాడితే మురికిగా అవ్వడం కూడా సాధారణం. వాళ్ళకి నొప్పి తెలీనివ్వండి. అస్తమాను సోఫాలో, కుర్చీల్లో కూర్చుంటే బద్ధకస్తులుగా తయారౌతారు.

– యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

# తెలంగాణ అస్తిత్వాన్ని శిఖర స్థాయిలో నిలబెట్టిన పార్టీ

### తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన నాయకత్వ ఆస్తి.!




**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : రాష్ట్ర సాధనే లక్ష్యంగా 24 ఏళ్ల కిందట పురుడోసుకున్న పార్టీ బీఆర్ఎస్ సుదీర్ఘ ప్రస్థానంలో అనేక ఆటుపోట్లకు ఎదురొడ్డి, తెలంగాణ అస్థిత్వాన్ని శిఖర స్థాయిలో నిలబెట్టిన పార్టీ ప్రజల ఆకాంక్షలకు అద్దంపడుతూ తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన నాయకత్వమే తరగని ఆస్తి 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ.. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలుదాం! సంకల్ప దీక్షతో బీఆర్ఎస్ రజతోత్సవ సభను చరిత్రలో నిలుపుదాం.! ఏప్రిల్ 27న ఓరుగల్లును గులాబీమయం చేద్దాం!! బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ భువనగిరి నియోజకవర్గం**

# 'ప్రైవేట్'కు ఇచ్చే అధికారం కలెక్టర్‌కు లేదు

### వివాదాన్ని తేల్చే అధికారం

### సివిల్ కోర్టుదే..కొండకల్ భూ వివాదంలో హైకోర్టు వ్యాఖ్యలు



హైదరాబాద్: భూముల వర్గీకరణ, రెవెన్యూ రికార్డుల్లో ఎంట్రీలకు సంబంధించిన వివాదాల్లో జోక్యం చేసుకుని, ఉత్తర్వులు జారీ చేసే అధికారం కలెక్టర్‌కు ఉండదని హైకోర్టు తేల్చిచెప్పింది. సివిల్ కోర్టులకు మాత్రమే అలాంటి అధికారం ఉంటుందని స్పష్టం చేసింది. ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా మారుస్తూ కలెక్టర్ కొత్తగా సర్వే నంబర్ కేటాయించడం చట్టవిరుద్ధమని చెప్పింది. రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం కొండకల్, మోకిల గ్రామాల మధ్య ఉన్న 40.12 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అని తేల్చుతూ సర్వే శాఖ, తహసీల్దార్ 2014లోనే ఉత్తర్వులు జారీ చేసినా, జిల్లా కలెక్టర్ దాన్ని ప్రైవేటు వ్యక్తుల పేర్లపై రికార్డుల్లోకి చేర్చుతూ ప్రొసీడింగ్స్ ఇవ్వడాన్ని తప్పుబట్టింది. వెంటనే ఆ ఉత్తర్వులను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం కొండకల్ సర్వే నంబర్ 398/ఏ, 400/ఏ, 402/ఏ, 402/ఏ1/1 లోని 2.14 ఎకరాల భూమిని 2008లో చట్టబద్ధంగా కొనుగోలు చేశామని, తన పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని కృష్ణరామ్ భూపాల్ అనే వ్యక్తి కబ్జా చేసి తమకు దారి ఇవ్వడం లేదంటూ జూబ్లీహిల్స్‌కు చెందిన శైలజ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆక్రమించిన 20.12 ఎకరాల ప్రభుత్వ భూమి 'బిలా దాఖలా'(ఎవరికీ చెందనిది, ఏ సర్వే నంబర్‌లో లేనిది) కేటగిరీ కిందకు వస్తుందన్నారు. ఈ భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ 2022, 2023లో కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను కొట్టివేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఈ భూ వివాదంపై 2014లో పిటిషన్ వేశామన్నారు. అప్పుడు సర్వే చేసిన అధికారులు 40.12 ఎకరాలు బిలాదాఖలా భూమిగా (ప్రభుత్వ భూమిగా) తేల్చారన్నారు. అందులో 20.12 ఎకరాలు ఆక్రమణల్లో ఉందని తహసీల్దార్ కౌంటర్ కూడా వేశారని చెప్పారు. ఇదిలా ఉండగా, ఆ భూమిని పట్టా భూమిగా పేర్కొంటూ విలేజ్ మ్యాప్‌ను మార్చాలని 2022లో కలెక్టర్ సర్వే శాఖకు ప్రొసీడింగ్స్ ఇచ్చారని నివేదించారు. 2023లో కొత్త సర్వే నంబర్లతో ప్రైవేటు వ్యక్తుల పేర్లను రికార్డుల్లో చేర్చారన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. సదరు భూములపై ఎలాంటి లావాదేవీలు నిర్వహించడం, భూమిని ఇతరుల పేరు మీదకు మార్చడం చేయొద్దని పిటిషనర్‌ను ఆదేశించారు. తదుపరి విచారణను జూన్ 21కు వాయిదా వేశారు.

# బిఆర్ఎస్ రజోత్సవ వేడుకలకు ఎల్బీనగర్ నుండి భారీ ఎత్తున తరలి రావాలి

## బియన్ రెడ్డిలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ 26 ఏప్రిల్:** బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్.కె.డి.నగర్ చౌరస్తా, సాహెబునగర్ గ్రామం మరియు గాయత్రీనగర్ బ్యాంకు కాలనీ చౌరస్తా వద్ద నిర్వహించిన జెండా పండుగ కార్యక్రమాలలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొని పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ నెల 27 న వరంగల్‌లో నిర్వహించనున్న సభను మన నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సతీష్ చౌదరి, ఉపాధ్యక్షులు మనోజ్ గౌరిశెట్టి, దయాకర్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు మునగాల రాఘవేందర్ రావు, మహిళా అధ్యక్షురాలు నిర్మలా దేవి ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగం రాజు, ఎస్టి సెల్ అధ్యక్షులు చందునాయక్, ఉద్యమకారులు మాధవరం నర్సింగ్ రావు, గడ్డం మల్లేష్ గౌడ్, నరేందర్ గౌడ్ , సీనియర్ నాయకులు అనిల్ చౌదరి, సుమన్ గౌడ్, బుచ్చిరెడ్డి, గంగం శివశంకర్, సతీష్ గౌడ్, గడ్డం మల్లేష్ గౌడ్, నక్క వెంకటస్వామి, అర్జున్ గౌడ్, జగమోహన్, నరేందర్ గౌడ్, రషీద్ , శశిధర్ రెడ్డి, కొంగర నరేష్, కొత్త భాస్కర్ గౌడ్, స్టేట్ టిఆర్ఎస్వి నాయకులు మధుసూదన్ రెడ్డి, యూత్ నాయకులు బోయపల్లి శ్రీకాంత్ రెడ్డి, కుంచాల రాంబాబు, ప్రకాష్, అమర్త్య , పారంద శ్రీకాంత్ , పార్టీ మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి, వర్ధని , వాణి, పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాజు యాదవ్, ఎస్ కే డి నగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, ఎస్ కే డి నగర్ కాలనీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి టెంపుల్ చైర్మన్ సోమి రెడ్డి, సెక్రటరీ జానకిరామారావు, టెంపుల్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు కృష్ణ రావు వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు వెంకటేశ్వరా కాలనీ అధ్యక్షులు కృష్ణ, సెక్రటరీ లక్ష్మణ చారి , శ్రీ గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు సూర్య నాయక్, గాయత్రి నగర్ ఫేస్ 3 కాలనీ అధ్యక్షులు రాజు గౌడ్, పాపిరెడ్డి కాలనీ అధ్యక్షులు శ్రీశైలం, భవాని ఎంక్లేవ్ అధ్యక్షులు నర్సిరెడ్డి, సౌభాగ్యనగర్ కాలనీ అధ్యక్షులు డాక్టర్ రాము, పార్టీ నాయకులు శేఖర్ గడాల, రామకోటి, యాదగిరి రాజు, సురేష్, రాజేందర్ గౌడ్, శంకర్ పగిల్ల, వెంకటేష్ చింతగల, రఘునాథ్, రవి నాయక్, హరిబాబు, రంగనాయక్, చందు, జైసింగ్, లక్ష్మణా చారి, సతీష్, శేఖర్, గణేష్ యాదవ్, రవి తుపాకీ, శ్రీనివాస్ రెడ్డి, మనోహర్, రామలింగేశ్వర రావు, జి.ఎన్.రావు, శ్రీకాంత్ మరియు ఎస్ కే డి నగర్ కాలనీ నుండి పెద్దలు జంగారెడ్డి, నారాయణ రెడ్డి, అమర్నాథ్, నారాయణ, కమలాకర్రావు, వెంకట్ రెడ్డి, కొండల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఖాసీం, ఇబ్రహీం, రమేష్ బాబు, భాస్కరగౌడ్, కృపాకర్ రెడ్డి పెద్ద ఎత్తున కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# చరిత్రలో కని విని ఎరుగని రీతిలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం

## మండల పార్టీ అధ్యక్షులు: గిర్కాటి నిరంజన్ గౌడ్



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 26:** వరంగల్ లో జరగబోయే భారత రాష్ట్ర సమితి పార్టీ రజితోత్సవ సభ జయప్రదం చేయాలని, చౌటుప్పల్ మండల కేంద్రంలోని ముఖ్య నాయకుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ, గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అణిచివేత వేయబడుతున్న మన తెలంగాణలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు 27 ఏప్రిల్ 2001 లో టిఆర్ఎస్ పార్టీ స్థాపించి ఎన్నో ఉద్యమాలు నడిపించి కేంద్ర ప్రభుత్వాన్ని మెడలువంచి 2014లో ప్రత్యేక తెలంగాణ కెసిఆర్ సారథ్యంలో సాధించుకున్నాం ఏర్పడిన తెలంగాణని బంగారు తెలంగాణ కావాలని, ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి ప్రజలకు అందించిన ఘనత కేసీఆర్ తెలంగాణని అన్ని రంగాలలో దేశంలోనే అగ్ర బాగానా నిలిపినఘనత కేసిఆర్ ది, నేడు ఆచరణ కానీ హామీలు ఆరు గ్యారెంటీలు 420 హామీలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఓట్లేసుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు15 నెలలు అయినా కూడా ఒక్క హామీని కూడా అమలు చేయకుండా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో విఫలం చేస్తూ అధికారం అంటే అవినీతి అనే చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాలలో దివాలా తీస్తుంది కావున ప్రజలందరినీ మేల్కొని మళ్లీ సారీ రావాలి కేసీఆర్ కావాలి అంటూ గ్రామ గ్రామాన ఉదయం 9 గంటలకు పార్టీ జెండాలను ఎగురవేసి బస్సులలో ప్రజలు ఉవ్వెత్తున బయలుదేరి వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవసభ జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ, యాట యోగానందం, మాజీ కౌన్సిలర్ తాడూరి పరమేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, దేవాలయ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, తోర్పునూరి మల్లేష్ గౌడ్, మునుకుంట్ల నరసింహ గౌడ్, మాజీ సర్పంచులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, పెద్దింటి చంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కొండ యాదగిరి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, పబతి ఆంజనేయులు గౌడ్, చీమకండ్ల కిష్టయ్య, సమిరెడ్డి జనార్ధన్ రెడ్డి, సుర్వి విజయ్ గౌడ్, మాచర్ల కృష్ణ, కడగంచి చలమందరాజు, అనిల్ యాదవ్, బత్తుల సింహాచలం, కంకల కృష్ణనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఫ్రో బెల్స్ గార్డెన్

## గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థులకు అవార్డుల పంపిణీ

## విద్యార్థులను ప్రోత్సహించేందుకు అవార్డుల ప్రధానం ప్రిన్సిపాల్ పి శ్రీధర్





**వార్త మిర్రర్, మల్కాజ్ గిరి:** విద్యార్థులకు చదువుతోపాటు వారికి ఆసక్తి ఉన్న రంగంలో ప్రతిభ కనబరిచేందుకు తమ పాఠశాల ఉపాధ్యాయులు అన్ని రకాలుగా సహకరిస్తామని ఫ్రొబె ల్స్ గార్డెన్ పాఠశాల ప్రిన్సిపాల్ పి శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు అవార్డులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో పాఠశాల నడిపిస్తూ ఎన్నో ఏళ్లుగా వారి నమ్మకాన్ని చూరగొనమని తెలిపారు. పాఠశాలలో విద్యతోపాటు క్రీడలు విద్యార్థులకు నైపుణ్యమున్న రంగాలలో వారిని ప్రోత్సహిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు తమకు నైపుణ్యం రంగంలో రాణించినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. 2024 25 కు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి అని తెలిపారు. అన్ని వసతులు కలిగిన తమ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన రెండవ తరగతి విద్యార్థిని బద్దుల దివ్యాంక యాదవ్ కు ఈ సందర్భంగా అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మల్లాపూర్ డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన - ఎమ్మెల్యే

**నాచారం, ఏప్రిల్ 26 ( వార్త మిర్రర్ ) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలో సుమారు రెండు కోట్ల అరవై ఆరు లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. రూ 60 లక్షలతో BT రోడ్డు కార్పెటింగ్, బీరప్పగడ్డ నుండి మల్లాపూర్ ఇండస్ట్రీ, మనిక్ చంద్ వరకు. రూ 35 లక్షలతో, వెంకటరమణ కాలనీలో సీసీ రోడ్డు పనులు. రూ 30 లక్షలతో, బ్రహ్మపురి కాలనీలో సీసీ రోడ్డు పనులు. రూ 45 లక్షలతో గుల్ మోహర్ గార్డెన్స్ G బ్లాక్ వద్ద బాక్స్ డ్రైన్ పెండింగ్ పనులు. రూ 45 లక్షలతో సింగం చెరువు తండా స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు డిఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు స్థానిక కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చలో వరంగల్ సభకు గులాబీ కుర్తాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### వంజరి ప్రవీణ్ కరిపె ను అభినందించిన బండారి

### వరంగల్ సభను విజయవంతం చేయాలని పిలుపు

**కాప్రా, వార్త మిర్రర్, ఏప్రిల్, 26:** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలలో భాగంగా హెచ్ బీ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్లో డివిజన్ మాజీ అధ్యక్షులు కరిపే ప్రవీణ్ వంజరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ రంగు కుర్తాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 100 మంది కార్యకర్తలకు గులాబీ కుర్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ రంగు కుర్తాలు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అంటూ ప్రవీణ్ ని అభినందించారు. ఆదివారం చలో వరంగల్ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, గంధం నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి....

### విగ్రహ దాతగా నిలిచిన రచ్చ కల్పనా లక్ష్మీనరసింహా రెడ్డి..

### ధ్వజస్తంభ దాతగా బూడిద ప్రవీణ్...

**మోత్కూర్ వార్త మిర్రర్ ప్రతినిధి:** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జటంగి భావి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ కల్పనా లక్ష్మీనరసింహారెడ్డి స్వామి వారి విగ్రహా దాతగా నిలిచారు స్వామి వారి విగ్రహానికి 71000 రూపాయలు మరియు ధ్వజస్తంభ దాతగా పాటిమట్ల బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బూడిద ప్రవీణ్ 61,000 రూపాయలు మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, బిఆర్ఎస్ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మోత్కూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొండ సోమల్లు, సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు రామపాక నాగయ్య, మాజీ ఎంపీటీసీ పానుగుల్ల విష్ణుమూర్తి, పెద్ద గొల్ల జటంగి రవి కుమార్, మల్లేష్, భాస్కర్, సోమన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో శాంతి జీర్ణించుకోలేని పాక్

**విశాఖపట్టణం:** ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దేశాలు మూల్యం చెల్లించక తప్పదు అని హెచ్చరించారు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.. విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పహల్గామ్ ఉగ్రదాడిపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేవారు.. పహల్గామ్‌లో జరిగిన దాడి దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్చగా పేర్కొన్నారు సత్యకుమార్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఏ నిర్ణయం అయినా.. మా మద్దతు ఉంటుందని అగ్రదేశాలు ముందుకు రావడం శుభపరిణామం అన్నారు.. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో అక్కడ ప్రజల దృష్టి మరల్చడం కోసం ఈ దాడికి తెగబడ్డారని ఆరోపించారు.. ఆర్టికల్ 370 రద్దుతో కాశ్మీర్ లో ప్రశాంత పరిస్థితిని జీర్ణించుకోలేక దుష్ట శక్తులు దాడులుకు తెగబడుతున్నాయని ఫైర్ అయ్యారు..



## శిల్పారామం లో అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు..

**మాదాపూర్ వార్త మిర్రర్ :** మాదాపూర్ లో ని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం కందుల కూచిపూడి నాట్యాలయం గురువు శ్రీ రవి కూచిపూడి "నృత్య సమ్మేళనం" నృత్య విభావరి ని ఏర్పాటు చేసారు. కూచిపూడి, కథక్, భరతనాట్యం, మణిపురి, పేరిణి, ఒడిసి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. శ్రీ మోహన్ రెడ్డి కథక్ నృత్యం లో శివ ద్రుపద్, తరణ అంశాలను, కుమారి సుగమ్య భరతనాట్యం లో బంటురీతి, ముద్దుగారే యశోద, నందిచాలా అంశాలను, శ్రీ ఎస్ కే బాద్షా మణిపురి లో దశావతారం, శ్రీ సాయి కుమార్ మరి యు శ్రీ సాయి సంతోష్ పేరిణి శివతాండవం లో మేళాప్రాప్తి, ఆకాశ సమీకరణం, శ్రీ రామ కౌండిన్య కూచిపూడి నందక నంద గోపాల , శ్రీ సత్య ప్రకాష్ ఒడిసి లో సూర్యా ఓష్టకం మరియు శ్రీ రవి శిష్య బృందం కూచిపూడి లో మహా గణపతిమ్, నమశ్శి వాయతే, అంశాలను ప్రదర్శించారు. కళాకారులందరిని శ్రీ రవి ఘనంగా సత్కరించారు.



## శ్రీ భగీరథ మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా ఏ పీ ప్రభుత్వం జీవో విడుదల

### 4వ తేదీన వైశాఖ శుద్ధ సప్తమి ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా భగీరథ మహర్షి జయంతి

**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి:**జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితమ్మ సగరుల ఆత్మ అభిమానాన్ని గుర్తించి శ్రీ భగీరథ మహర్షి జయంతిని రాష్ట్ర పండగగా 4/5/2025 తేదీన వైశాఖ శుద్ధ సప్తమి ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా జరిపించుటకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం జరిగింది ఈ జీవో విడుదలకు రాష్ట్రగౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వీరంక గురుమూర్తి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఉత్తరాంధ్ర జోన్1 కోఆర్డినేటర్ పూతి కోటేశ్వరరావు, కృషి చేసినారు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపా ఆంధ్ర ప్రదేశ్ సగర సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు అనకాపల్లి పార్లమెంటు బీసీ కోఆర్డినేటర్ గుర్రం నూకరాజు, విశాఖ పార్లమెంట్ సగర సాధికారిక కన్వీనర్ రాసన బోయిన శ్రీనివాసరావు, 86 వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు ములికి లోవరాజు, విశాఖపట్నం సగర సాధికారిక నాయకులు డోనాద్రి అప్పలనాయుడు, అనకాపల్లి జిల్లా సగర సాధికారిక నాయకులు నక్క ప్రసాద్, గారపాటి శ్రీనివాసరావు, పాల్గొనడంజరిగింది





## శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సమావేశం..

**మర్రిగూడ(వార్త మిర్రర్):** మండలంలోని శివన్నగూడెం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఆలయ నిర్మాణం, నిధుల సేకరణ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించుకున్నారు. శివన్నగూడెం గ్రామంలో అపురూపంగా నిర్మాణం అవుతున్న ఈ ఆలయానికి వందల ఏండ్ల చరిత్ర కలిగినది. చుట్టు పక్క గ్రామాలకు సైతం ఈ ఆలయం ప్రసిద్ధిగాంచిన పురాతన ఆలయంగా కోరిన కోరికలు, జీవితంలో అభయం ఇచ్చే కోట్ల గూడెం ఆంజనేయ స్వామి ఆలయం చాలా ఏండ్ల నుండి నిర్మాణానికి నోచుకోలేదు. కొంతమంది శివన్నగూడ గ్రామానికి చెందిన పెద్దల నిర్ణయం మేరకు మరియు దేవాదాయ శాఖ వారి సహకారంతో నేడు ఆలయం రూపుదిద్దుకుంది. శివన్నగూడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ కి అతి చేరువలో ఉన్న ఈ ఆలయం, భవిష్యత్తులో టూరిస్టులకు అభయంగా నిలువనుంది. ఇప్పటివరకు ఆలయ నిర్మాణానికి 50 లక్షల వరకు నిర్మాణం జరిగింది. పూర్తి నిర్మాణానికి కావాల్సిన నిధుల కోసం సేకరించే కార్యాచరణని ఆలయ ప్రాంగణంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కన్వీనర్ మిడిమాలపు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మారేపెల్లి గిరిధారచార్యులు, కో కన్వీనర్స్ దాసరి గోపాల్, మాకం చెన్న కేశవులు, మంచికంటి రాజు కమిటీ సభ్యులు మిడిమాలపు యాదగిరి రెడ్డి, మాకం గంగాధర్ నేత, మరియు గ్రామ పెద్దలు వంగాల రవీందర్ రెడ్డి, సంకబుడ్డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





## వేడుకలకు హాజరైన ప్రభుత్వ సలహాదారులు కేకే... నగర సిపి సివి ఆనంద్ ఇతర ప్రముఖులు

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 26....** ఉస్మానియా విశ్వవిద్యాలయం 108 ఆవిర్భావ వేడుకలు ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అశువులు బాసిన వారికి రెండి నిమిషాల పాటు నివాళులర్పించారు. ఆ తర్వాత ప్రారంభమైన ఆవిర్భావ వేడుకల్లో కిక్కిరిసిన విద్యార్థులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, ఉద్యోగుల మధ్య పునర్వైభవాన్ని సాధిద్దామని ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యవహారాల సలహాదారు, రాజ్యసభ మాజీ సభ్యుడు కె. కేశవరావు మాట్లాడుతూ.... విద్య, పరిశోధనా రంగాల్లో ఓయూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆధునిక తెలంగాణ రూపకల్పనలో ఓయూ పాత్రకీలకమైనదన్నారు. సమకాలీన స్థితుగతులు, పరిస్థితులకు అనుగుణంగా పాఠ్యప్రణాళిక రూపొందించాలని... అన్ని రంగాల్లోనూ ఓయూ ముందుండాలని అన్నారు. ఇప్పటికీ అత్యుత్తమ విద్యాబోధనలో ఓయూ తన స్థానాన్ని నిలువుకుంటుందని... అయితే ఇది సరిపోదని గుర్తు చేశారు. విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని.... ఓయూ సహా రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు అవసరమైన సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఓయూతో తనకున్న అనుబంధాన్ని పూర్వ విద్యార్థిగా ఇక్కడ తిరిగిన రోజులను గుర్తు చేసుకున్నారు. గౌరవ అతిథిగా హాజరైన డైరెక్టర్ జనరల్, హైదరాబాద్ నగర పోలీ కమిషనర్ సీవీ ఆనంద్ ప్రసంగం విద్యార్థులను ఆకట్టుకుంది. ఓయూ విద్యార్థులు సమగ్ర ప్రతిభకు పర్యాయపదంగా ఆయన అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు కీలక భూమిక పోషించే అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. తాను ఓయూ క్రికెట్ జట్టుతో పాటు బాస్కెట్ బాల్ జట్టులో సభ్యుడిగా ఆడిన రోజులను గుర్తు చేసుకున్నారు. అతి చిన్న వయసులో ఐపీఎస్ అధికారిగా ఎంపికయ్యానని చెప్పుకొచ్చారు. ఓయూకు రుణపడి ఉన్నానన్న ఆనంద్... ఏదైనా చేయాలని ఉందని తన మనసులోని మాటను బయటపెట్టారు. ఇందుకు అవసరమైన కార్యాచరణతో విశ్వవిద్యాలయ పాలకవర్గం ముందుకు రావాలని సూచించారు. ఓయూ దేశ స్థాయిలో రాణించేలా పాఠ్య ప్రణాళికల్లో మార్పులు తీసుకురావాలని సూచించారు. ప్రొఫెసర్ కుమార్ మొలుగరం నాయకత్వంలో... సరైన దిశలో పునర్వైభవాన్ని సాధిస్తుందని ఆకాంక్షించారు. పోలీసు అధికారిగా రెండు వైపులా విశ్లేషణ చేసే అవకాశం తనకు ఉంటుందన్న ఆయన... ఓయూ ప్రతిష్టలో ఉపయోగపడే ప్రతి అవకాశాన్ని వదులుకోనని స్పష్టం చేశారు. ఓయూలో అడుగుపెట్టగానే ఏదో తెలియని అనుభూతి చెందానని కాస్త ఎమోషన్ అయ్యారు. తన తాత దూరదృష్టి పట్ల ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ మనవడు నవాబ్ మీర్ నజాఫ్ అలీఖాన్ భావోద్వేగానికి లోనయ్యాడు. నిజాం వారసుడిగా ఉస్మానియా విజయాలను చూసి గర్విస్తున్నానని అన్నారు. అంతకు ముందు కార్యక్రమానికి ప్రారంభోపన్యాసం చేసిన ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం మాట్లాడుతూ... ఇటీవల కాలంలో ఓయూ సాధించిన విజయాలను వివరించారు. ఓయూ పునర్వైభవం దిశగా ఆవిర్భావ వేడుకల వేదికగా పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. విద్యా, పరిశోధనా రంగాల్లో ఓయూ ఉత్తమ ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రానున్న రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తామని హామీ ఇచ్చారు. ఓయూతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరూ ఓయూ అభివృద్ధి లో పాలు పంచుకోవాలని కోరారు. ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఆవిర్భావ వేడుకల్లో కీలకోపన్యాసం చేసిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ... 1966లో నియమించపడ్డ కొఠారి కమీషన్ విద్యారంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని కోరుకున్నప్పటికీ... నేటికీ నాలుగు శాతానికి మించి కేటాయింపులు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగంపై అజమాయిషీ చేయటానికి కేంద్రప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని పేర్కొన్నారు. యూజీసీ నామమాత్రపు నిధులను కేటాయిస్తూ... సర్కులర్ల పేరుతో విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని ప్రశ్నార్థకం చేస్తుందని అన్నారు. ఆవిర్భావ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన లోకకవి అందెశ్రీ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఓ గొప్ప కార్యక్రమంలో పాల్గొన్నానని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ గాలికి, నేలకు వైబ్రేషన్ ఉంటుందని... అవకాశం దొరికిన ప్రతి సందర్భం ఓయూలో గడిపేందుకే ఇష్టపడుతానని అన్నారు. ఈ చెట్ల కిందే ఎన్నో పాటలు రాసిన సందర్భాన్ని గుర్తు చేశారు. జై భోలో తెలంగాణ... జనగర్జనలో జడివాన అంటూ తెలంగాణ ఉద్యమంలో ఉద్రూతలూగించిన తన పాటన మరో సారి పాడటంతో విద్యార్థులంగా గొంతు కలిపారు. తాను రాసిన జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం తెలంగాణ రాష్ట్ర గీతం కావటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆయన పాడిన పలు పాటలు విద్యార్థులను ఆకర్షించాయి. ముగింపు వేడుకలకు గౌరవ అతిథిగా హాజరైన ఐఏఎస్ అధికారి, కమిషనర్ కాలేజియేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ శ్రీదేవసేన మట్లాడుతూ... ప్రతిష్ఠాత్మక ఓయూ ఆవిర్భావ వేడుక్లలో పాల్గొనటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఓయూకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఓయూ మరిన్ని విజయాల సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితెందర్ కుమార్ నాయక్, యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ లావణ్య, విద్యార్థి వ్యహారాల డీన్ ప్రొఫెసర్ రాజేంద్ర నాయక్, కార్యక్రమ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కొండానాగేశ్వర్ రావు సహా ఇతర సీనియర్ అధ్యాపకులు, ప్రిన్సిపల్స్, డీన్లు, డైరెక్టర్లు, ఉద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పహల్ గావ్ లో పర్యాటకులపై ఉగ్రమూకల దుశ్చర్యను, భారత సార్వభౌమత్వంపై దాడిగా పరిగణిస్తున్నాం...

**హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి:** కులాలు మతాలు వేరైనా ఈ దేశంలో పుట్టిన ప్రతీ భారత పౌరుడు దేశ సమగ్రతకు ,భద్రతకు భంగం వాటిల్లితే సహించేది లేదని బీసీ రాజ్యాధికార సమితి నాయకులు ముక్త ఖంఠంతో నినదించారు. పహల్ గావ్ లో జరిగిన ఉగ్రదాడిలో మృతిచెందిన 28 మంది పర్యాటకులకు క్రొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటిస్తూ బీసీ రాజ్యాధికార సమితి నాయకులు లోయర్ ట్యాంక్ బండ్ వద్ద గల అంబెడ్కర్ విగ్రహం వద్ద ఘన నివాళు లు అర్పించారు.. ఇది ముమ్మాటికీ దాయాధి దేశమైన పాకిస్థాన్ పిరికి చర్య అని అధ్యక్షులు దాసు సురేశ్ ఉటంకించారు..తదనంతరం మీడియా తో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ పర్యాటక ప్రాంతాల్లో భద్రతను మరింత కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు. కాశ్మీర్ లోని స్థానిక యువత మద్దతుతో లష్కర్ ఏ తోయిబా , అర్కత్ ఉల్ ముజాహిదీన్ , జేషే మొహమ్మద్ వంటి ముష్కర గుంపులను ఏరివేయాలన్నారు. ఇందుకు వేలి ముద్రలు, ఫేస్ రికగ్నిషన్ లాంటి సాంకేతికతను విస్తృతంగా వాడాలని కోరారు .భారత దేశానికి అనుకొని ఉన్న దేశాలతో పటిష్ట ఫెన్సింగ్ ను నిర్మించాలన్నారు. ప్రపంచదేశాల మద్దతుతో పాకిస్తాన్ మరియు తీవ్రవాద సంస్థలపై ఉక్కు పాదం మోపాలని



ప్రధానిని కోరారు . కులాలు మతాలు వేరైనా దేశ రక్షణ , దేశసార్వభౌమాధికార పరిరక్షణకు మేమంతా ఒక్కటై నిలుస్తాం అని అన్నారు. మృతుల కుటుంభాలకు, భారత సైనికులకు, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి అండగా మేమున్నాం అన్నారు. జమ్మూ, కాశ్మీర్ లో సురక్షితంగా లేని ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే నో సేఫ్ జోన్ గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పహల్ గావ్ లో పర్యాటకులపై ఉగ్రమూకల దాడి పాశవికమైనదని భారత ఆర్మీ నుండి త్వరలోనే ముష్కరులకు ప్రతిఘటన తప్పదని తెలిపారు..ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు బండారు పద్మావతి , తాళ్ల భాగ్యలక్ష్మి , సికింద్రాబాద్ నియోజక వర్గ అధ్యక్ష కార్యదర్శులు బొమ్మ నరేందర్ , మంద వెంకటస్వామి , సీనియర్ మహిళా నాయకురాలు బాయమ్మ , పైరసాని దుర్గేష్ , శారద , లక్షీ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**కాప్రా, వార్త మిర్రర్,ఏప్రిల్,25:** జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై ఏప్రిల్ 22న ఉగ్రవాద ముష్కరులు జరిపిన దాడిలో మృత్యువాత పడ్డ పర్యాటకుల ఆత్మకు శాంతి కలగాలని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీ మీర్పేట్



హౌసింగ్ బోర్డ్ డివిజన్లోని ఫేస్ వన్ గ్రౌండ్ నుంచి కైలాసగిరి ఆర్చ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.కొవ్వొత్తుల ర్యాలీలో వాసవి క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి,జిల్లా ఆఫీసర్లు శ్రీనివాస్ జెడ్ సి. రామచందర్,వీరేశం, శ్రీనివాస్,మల్లేశం, రమణ కుమార్, సత్యనారాయణ, నాగేందర్, అశోక్,శ్రీనివాస్, రాకేష్ , చంద్రశేఖర్, రామారావు, వెంకటేష్. మధు సుధన్, భాస్కర్, కళ్యాణి క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్వకుర్తి గ్రంథాలయం "గోస" పట్టదా..?

### శిథిలవస్థకు చేరుకున్న గ్రంథాలయం
### భయాందోళనలకు గురవుతున్న పాఠకులు




కల్వకుర్తి ఏప్రిల్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:-విజ్ఞానపు భాండాగారాలుగా గ్రంథాలయాలు ఎంతో ప్రసిద్ధి. అంతేగాక వాటిని ఆధునిక దేవాలయాలుగా మిక్కిలి కొనియాడతాం. లైబ్రరీ పదం వింటేనే ప్రపంచంలోనే మేధావులైన 'ఐన్ స్టీన్, అంబేద్కర్, స్టీఫెన్ హాకింగ్' లాంటి వాళ్లు గుర్తొస్తారు. సామాన్యులు సైతం పోటీ పరీక్షల అభ్యర్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడంలో, మానవ సమాజంలో సమూల మార్పులకు పూల బాటలు వేస్తాయి. అంతటి ప్రాముఖ్యత గల ప్రభుత్వ గ్రంథాలయం0 శిథిలావస్థకు చేరింది. ఎండకు ఎండి, వానలో తడిసి కూలే స్థితికి చేరుకున్నాయి. విలువైన పుస్తకాలు తడిసి ముద్దవుతున్నాయి. కోట్లు వెచ్చించినా తిరిగిరాని జ్ఞాన సంపద పాడవుతోంది. ఇందుకు ప్రత్యేక నిదర్శనంగా మూడు దశాబ్దాల చరిత్ర గల కల్వకుర్తి గ్రంథాలయ దుస్థితే అద్దం పడుతోంది.పదిమందికి విజ్ఞానాన్ని అందించేందుకు గతంలో మండలానికో గ్రంథాలయాన్ని నిర్మించారు. తర్వాత వాటి బాగోగులు పట్టించుకోకపోవడంతో అవి నేడు ప్రాణాలు తీసేలా తయారయ్యాయి. మండల కేంద్రమైన కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం ఎప్పుడు కూలుతుందోనన్న స్థితిలో ఉంది. పెచ్చులు ఊడిపోయి నెర్రలు వారిన గోడలు స్లాబ్ పెచ్చులు వుడి సీకులు కనిపిస్తున్నాయి.కిటికీలు కూడా సరిగ్గా లేని దుస్థితిలో గ్రంథాలయం కనిపిస్తుంది. పేద మధ్య తరగతి నిరుద్యోగులు స్టడీ హాళ్ళకి సరిపడా డబ్బులు లేక గ్రంథాలయాన్ని ఆసరాగా చేసుకుని చదువుకునేవారు ఎందరో ఉన్నారు. అయితే నిత్యం గ్రంథాలయానికి వచ్చే పాఠకులు భయాందోళనకు గురవుతున్నారు. కొంతమంది రావడం మానేశారు. అధికారులు పలుమార్లు శిథిల భవనాన్ని చూసి వెళుతున్నారే తప్ప కనీసం భవనానికి మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయించడం లేదు. ఇక పాలకులైతే మనకెందుకులే అన్నట్లుగా ఉన్నారు. ఈ విషయం పై వార్త మిర్రర్ ప్రతినిధి చరవాణి ద్వారా గ్రంథాలయ చైర్మన్ నీ వివరణ అడగగా మరమ్మతుల కోసం ఎంత ఖర్చవుతుందో అంచనా వేయడం జరిగిందని త్వరలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.

## బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలి

### తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ



వార్త మిర్రర్,తుర్కయంజాల్: వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ భారీ బహిరంగ సభలు నిర్వహించడంలో బీఆర్ఎస్ పార్టీని మించిన రాజకీయ పార్టీ లేదన్నారు .సిల్వర్ జూబ్లీ బహిరంగ సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించేందుకు పార్టీ ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రసంగాన్ని వినేందుకు దేశంలోని రాజకీయ పార్టీల నాయకులు మేధావులు ప్రజలు ఎంతగానో ఆసక్తి కనబరుస్తున్నారని వెల్లడించారు. పార్టీలకతీతంగా ప్రజలు అభిమానులు బహిరంగ సభకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తల్లిదండ్రులు నివాసం ఉంటున్న ఇంటిని కూల్చి వేసే ప్రయత్నం చేసిన సంఘటనలో కొడుకు పై వనస్థలిపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు



ఎల్బీనగర్ 26 ఏప్రిల్ : వృద్దులైన తల్లిదండ్రులు నివాసముంటున్న ఇంటిని కూలీలతో కూల్చివేసే ప్రయత్నం చేసిన సంఘటనలో కొడుకు పై వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. తెలిపిన కథనం ప్రకారం సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీస్ స్టేషన్ పరిధిలోని శారద నగర్ నరసింహపురం కాలనీలో నివాసం ఉంటున్న సామ నర్సింహారెడ్డి (85 ) తన భార్యతో కలిసి తాను నిర్మాణం చేసుకున్న పాత ఇంటిలో నివాసం ఉంటున్నాడు. అయితే నరసింహారెడ్డి పెద్ద కుమారుడు సామ దేవేందర్ రెడ్డి శుక్రవారం ఉదయం సమయంలో కొంతమంది కూలీలతో కలసి వచ్చి ఇంట్లో నివాసం ఉంటున్న తండ్రిని బయటకు పంపి ఇంటి కిటికీలను తొలగించి ఇంట్లో ఉన్న మంచము బీరువాలను బయటికి వేసే ప్రయత్నం చేస్తుండగా స్థానికులు 100 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న వనస్థలిపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇంటిని కూల్చి వేస్తున్న కూలీలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. తండ్రి నరసింహారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు కొడుకు దేవేందర్ రెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి

### ......న్యాయమైన పార్ట్ టైం అధ్యాపకుల డిమాండ్ అమలుకు కృషి చేస్తా...ఎమ్మెల్సీ.తీన్మార్ మల్లన్న



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 26.... తెలంగాణ అల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల ఉద్యోగ భద్రత కల్పించాలని,జీవో నెంబర్ 21 లో పార్ట్ టైం అధ్యాపకులకు వెయిటేజ్ ఇవ్వాలని,యూనివర్సిటీ రిక్రూట్మెంట్లలో పార్ట్ టైం అధ్యాపకులకు ప్రథమ ప్రాధాన్యత నివ్వాలనే ప్రధాన డిమాండ్లతో 5వ రోజు చేస్తున్నటువంటి నిరవధిక సమ్మెకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరై పార్ట్ టైం టీచర్లను ప్రభుత్వము మోసం చేస్తుందని వెంటనే పార్ట్ టైం టీచర్ల సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో పార్ట్ టైం టీచర్ల పక్షాన తను పోరాటం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసినటువంటి సూదగాని హరి శంకర్ గౌడ్, సుదర్శన్ గౌడ్, తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్ట్ టైం అధ్యాపకులకు ఇచ్చినటువంటి ఉద్యోగ భద్రత హామీని నిలబెట్టుకోవడంలో విఫలమైతుందని, ప్రభుత్వము వెంటనే పార్ట్ టైం అధ్యాపకులను ఉద్యోగ భద్రత కల్పించి వాళ్ళ సమస్యలను పరిష్కరించకపోతే మేమందరము కూడా పార్ట్ టైం టీచర్ల పక్షాన ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి ,ప్రధాన కార్యదర్శి డాక్టర్ అరుట్ల జానకి రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్వీ రత్నం, ఉపాధ్యక్షులు డాక్టర్ యుగేందర్, డాక్టర్ సుందర్, డాక్టర్ వరలక్ష్మి ,డాక్టర్ కవిత కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ జూలు నాగేశ్వర్, డాక్టర్ భానోతు శంకర్, డాక్టర్ దుబ్బా రంజిత్, డాక్టర్ నల్లిగంటి శరత్, డాక్టర్ కర్ణాకర్ డాక్టర్ చీకట్ల శ్రీనివాస్ డాక్టర్ అశోక్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సాగరిక డాక్టర్ వనిత, డాక్టర్ దేవేంద్ర, డాక్టర్ జ్యోతి, డాక్టర్ నౌషిన్, డాక్టర్ పిరాసద్ ఉన్నిసా, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ తిరుపతమ్మ, డాక్టర్ ఎంఎన్ చారి, డాక్టర్ ప్రశాంత్ ,డాక్టర్ బోనాల మురళి, డాక్టర్ కట్టా శేఖర్, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపేట లో పహల్గాం అమరులకు కన్నీటి నివాళులు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 26:జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో ఇటీవల కాశ్మిర లోని పహల్గాం లో పాకిస్తాన్ ముష్కరుల చేతిలో అసువులు బాసి అమరులైన మన పౌరులందరికి అశృనాయనలతో నివాళులు అర్పిం చడం జరిగింది. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్ నుండి వచ్చి అమాయకులను కాల్చి చంపిన ముస్కరులను, వారికి ఆశ్రయం కల్పించినవారికి వారి భాషలోనే భారత ప్రభుత్వం వారికి సమాధానం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ తంగెల్ల రమేష్, జనా స్వరూప గోపి, మాజీ ఎంపిటిసి జానా సారిక-గంగాధర్, నాయకులు జోగినిపెల్లి తిరుపతి గౌడ్, తిరుమల శంకర్, చిలుక శ్రీనివాస్, ఆడెపు సురేష్, ఆడెపు మధు, కొమురవెల్లి శరత్, ఆకుల శ్రీనివాస్, అబ్దుల్ రహీమ్, ఏలేటి నారాయణ రెడ్డి, సిరి పురం సురేష్, ముత్యాల వెంకటేష్, గొల్లమల్లయ్యతదితరులు పాల్గొన్నారు.

### కాశ్మీర ఘటనతో ఆగిన పెళ్లి బాజా

భారత్- పాక్ సంబంధాలు బాగా దెబ్బ తిన్న ఈ నేపథ్యంలో.. ఓ యువకుడి పెళ్లి అర్థాంతంగా ఆగిపోయింది. బరాత్‌తో పాక్‌లోకి ఎంట్రీ ఇద్దామనుకున్న వరుడికి సైన్యం షాక్ ఇచ్చింది. పెళ్లీ లేదు.. గిల్లీ లేదు పొమ్మంటూ వెనక్కు పంపేసింది. ఈ సంఘటన రాజస్తాన్‌లోని బార్మర్‌కు చెందిన సైన్‌తాన్ సింగ్ జీవితంలో చోటు-చేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. రాజస్తాన్‌లోని బార్మర్‌కు చెందిన 25 ఏళ్ల సైన్‌తాన్ సింగ్‌కు పాకిస్తాన్, సింధు ప్రావిన్స్‌లోని అమర్ కోట్ జిల్లాకు చెందిన కేశర్ కన్వర్ అనే యువతితో నాలుగేళ్ల క్రితం పెళ్లి నిశ్చయం అయింది.



## దళిత జన సమితి కార్యకర్త కళ్యాణ్ ను పరామర్శించిన, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 26 ....4రోజుల క్రిందట మల్కాజ్గిరి మిర్జాల్ గూడ కమాన్ సమీపంలో బైక్ రాపిడో నడుపుతూ జీవనం సాగిస్తున్న (డిజేఎస్ )దళిత జన సమితి కార్యకర్త గంధం కళ్యాణ్ ను వెనుక నుండి వచ్చిన కారు ఢీకొట్టడంతో కాలుకు గాయం అయ్యింది...కళ్యాణ్ అక్కడికక్కడే కింద పడి అవస్థతో బాధపడుతున్న విషయం తెలుసుకొని దళిత జన సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్ వెంటనే తనని మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ పరిధికి వెళ్లి అక్కడ ఎస్సైతో సమస్యను చర్చించి ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే స్పందించారాని బొజ్జ రమేష్ పేర్కొన్నారు. మీర్జాల్ గుడ కమాన్ దగ్గర జరిగిన సంఘటన సిసి పూటేజ్ లో పరిశీలించి తక్షణమే వాహనం నెంబర్ ద్వారా అతనిని పట్టుకోవడం జరిగిందన్నారు. నిరుపేద కుటుంబమైన గంధం కళ్యాణ్ కు తగిన న్యాయం చేయాలని మల్కాజ్గిరి ఎస్సై కొండల్ ని కోరి తన కుటుంబానికి న్యాయం చేపించడం జరిగిందన్నారు. గాయానికి గురైన అతను దాదాపు 20 రోజులపాటు ఇంట్లో ఉండవలసి వచ్చింది. వాహనం ప్రమాదానికి కారణమైన వ్యక్తి ద్వారా వారితో ఆర్థిక సాయం కూడా ఇప్పించి న్యాయం చేయడం జరిగిందన్నారు. ఆదివారం తన నివాసానికి వెళ్లిన డి జె ఎస్ దళిత జన సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్ ఆయనను పరామర్శించి యోగక్షేమలు తెలుసుకొని ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. డీజే ఎస్ తన కార్యకర్తలకు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



## విశ్వశాంతి పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత ....

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 26: జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న కొడిమ్యాల రిచిత అనే విద్యార్థిని కి ఇదే పాఠశాల లో 2002- 03 పదవ తరగతి చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు తన విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు ప్రతి సంవత్సరం ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఈ విద్యార్థికి ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందజేస్తు మానవత్వాన్ని చాటుకుంటున్నారు. అలాగే ఆ విద్యార్థి కుటుంబానికి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. తన తోటి పాఠశాల విద్యార్థులు ఆర్థిక సాయం చేయడంతో రిచిత కుటుంబం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాయికల్ పట్టణ ఎస్సై సుదీర్ రావు మరియు మున్సిపల్ కమిషనర్ మనోహర్ ల చేతుల మీదుగా ఈ నగదు ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ పిల్లలకు ఆశీర్వచనాలు ఇచ్చి వాళ్ళు జీవితం లో రాణించాలని ఆకాంక్షిస్తూ వచ్చిన అతిథులను శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, షారు, రజిత, సంజన, ఇందుజా, మమత, ప్రత్యూష, అపర్ణ, మనీషా, స్రవంతి, మమత, రాజ్యలక్ష్మి, సహస్ర తదితరులు పాల్గొన్నారు.



## పహల్గాం దాడికి నిరసనగా ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 26: పహల్గాం లో హిందూ యాత్రికులను ఇస్లామిక్ ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని నిరసిస్తూ శనివారం రాత్రి చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. క్రూర మృగాల్లా వ్యవహరించిన పాక్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఉగ్రదాడుల్లో అసువులు బాసిన అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరుకుంటూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తోర్పునూరి సాయిలు మాట్లాడుతూ, దాడికి కారకులైన ఉగ్రవాదులను వెంటాడి, వేటాడి చంపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. హిందూస్థాన్లో హిందువులపై దాడులు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఇస్లామిక్ ఉగ్రవాదులను హిందువులపై దాడికి ఉసిగొల్పుతున్న పాకిస్థాన్ కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పాకిస్థాన్, ఇస్లామిక్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూదల భిక్షం గౌడ్, యాదాద్రి భువనగిరి ఫోటోగ్రఫీ జిల్లా ఉపాధ్యక్షులు యజ్ఞమాచారి, జిల్లా సహాయ కార్యదర్శి కాటంరాజు గౌడ్, మండల కోశాధికారి వనం రుషి, మండల సహాయ కార్యదర్శి రోషణ గారి రాఘవేంద్ర గౌడ్, తోర్పునూరి మల్లేష్ గౌడ్, ఊడుగు రమేష్ గౌడ్, కందగట్ల కృష్ణ, మెట్టు రామచంద్రారెడ్డి, కత్తుల రవి, బొడిగె ప్రభాకర్, కత్తుల ప్రవీణ్, ఇటుక మల్ల మహేందర్, నల్లంకి మహేష్, లక్కు సతీష్, వాసు, మధు, శివ, శివకుమార్ చారి, దేశగోని రాజు, పల్లెర్ల సుజిత్, చేకూరి రాజు, చిరుగుళ్ళ నవీన్, రుద్ర సంతోష్, తీరందాసు రమేష్, బోయ సంపత్, చెరుకు పవన్, బుంగ వంశీ, పండు, నిఖిల్ చారి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత అభివృద్ధికి ముఖ్యమంత్రి కి చిత్తశుద్ధి ఉంట బడ్జెట్లో 2000 కోట్ల రూపాయలు కేటాయించాలి

## బొల్ల శివశంకర్ అఖిల భారత రాజకియం విభాగం అధ్యక్షులు, మునుగోడు నియోజకవర్గం




**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి:** అఖిల భారత రాజకియం విభాగం అధ్యక్షులు బొల్ల శివశంకర్ మాట్లాడుతూరాష్ట్రంలో చేనేత మరియు పవర్లూమ్ కార్మికులకు ఉపాధి లేక సంక్షేమ పథకాలు అమలు కాక గత సంవత్సర కాలంగా 32 మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడడం నేతన్నల సమస్య ఎంత తీవ్రంగా ఉందో రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి వాగ్దానాలు రాష్ట్రంలో ఉన్న కార్మికులందరికీ ఉపాధి కల్పిస్తామని ప్రభుత్వ రంగ సంస్థలకు కావలసిన వస్త్రాలను ఉత్పత్తి చేయించడం ద్వారా కార్మికులకు ఉపాధి కల్పించి మెరుగైన ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అనేక వాగ్దానాలు ఇచ్చింది అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసి నేతన్నల చావులకు కారణం అయ్యింది. రాష్ట్రంలో నేతన్నలు 32 మంది ఆత్మహత్య చేసుకుంటే కనీసం ముఖ్యమంత్రి కానీ చేనేత శాఖ మంత్రి కానీ ఆ కుటుంబాలను పరామర్శించలేదు కనీసం అ కుటుంబాలని ఆదుకోలేదు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు వాగ్దానాల పేరుతో కాలయాపన చేయడం తప్ప ఆచరణలో పెట్టడం లేదు చేనేత కార్మికుల ఒక లక్ష రూపాయల లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించారు కానీ ఒక లక్ష రూపాయల రుణానికి పైగా ఉన్నవారికి రుణమాఫీ వర్తించదని ప్రభుత్వం ప్రకటించడం ఇది కార్మికులను మోసం చేయడమే అవుతుంది త్రిఫ్ట్ ఫండ్ పథకం అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ఎంక్వయిరీ ల పేరుతో లబ్ధిదారులను వేదిస్తూ సంఖ్యను తగ్గించే కుట్రలు చేస్తున్నది మహిళా స్వయం సహాయక గ్రూపులకు రెండు చీరలు చొప్పున ఉత్పత్తి చేయిస్తామని గత ఎనిమిది నెలల క్రితం ప్రకటించి నేటికీ ఈ పథకాన్ని ప్రారంభించకపోవడం ఇటు కార్మికులను అటు మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందిప్రాథమిక చేనేత సహకార సంఘాలకు మరియు టెస్కోకు ఎన్నికలు జరిపి పాలకవర్గాలను నియమించి సహకార రంగాన్ని బలోపేతం చేయాలి అని గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి చేనేత శాఖామంత్రి కి సమస్యలను పరిష్కరించాలి అని అనేక సందర్భాలు విన్నవించిన సమస్యలను పరిష్కరించకుండా ప్రకటన వరకే పరిమితం అవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలు అమలు కావాలి అంటే రాష్ట్ర ప్రభుత్వానికి చేనేతల పట్ల చిత్తశుద్ధి ఉంటే 19వ తేదీన ప్రవేశపెట్టే బడ్జెట్లో చేనేత రంగానికి 2000 కోట్ల రూపాయలు కేటాయించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది బడ్జెట్లో చేనేతకు న్యాయం జరగకపోతే చేనేత సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు

# భూ భారతి సదస్సు పై బీజేపీ నేతల ఆగ్రహాం



**కల్వకుర్తి ఏప్రిల్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:**-కల్వకుర్తి మండలంలోని పద్మశాలి భవనంలో భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం రైతులకు మేలు చేసే భూ భారతి సదస్సు హడావిడిగా నిర్వహించాడం పై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల కు ముందుగా సమాచారం ఇవ్వకుండా సదస్సు ను ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజసం అని రైతులు లేకుండా అవగాహన ఎవరికోసం నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ సదస్సు భూ భారతి అవగాహన సదస్సు లా లేదని కాంగ్రెస్ పార్టీ సదస్సుల ఉందని ఎద్దేవా చేశారు. వేదిక పై ఎలాంటి బాధ్యతలు లేని కాంగ్రెస్ పార్టీ నాయకులే ఉన్నారని,సదస్సు పై అవగాహన కల్పించడానికి వచ్చిన అదనపు కలెక్టర్, ఆర్డీవో, ఏవో, తప్ప మిగతా వారందరూ కాంగ్రెస్ పార్టీ నాయకులేనని అన్నారు.రైతు లేనిదే రాజ్యం లేదు అలాంటి సభలో రైతులే లేరని అందుకు ఈ సదస్సు ను బీజేపీ నేతలు వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా రైతులు ఈ సదస్సులో పాల్గొంటే రైతుల యొక్క సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేస్తే వాటినీ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యని పరిష్కరిస్తే పిమ్మట భవిష్యత్తులో భూములకు సంబంధించిన ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కారం చేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉందని అన్నారు. గతంలో చాలా సంవత్సరాల క్రింద కొంత ప్రభుత్వ భూమిని పేద రైతులకు లవణ పట్టా, మాన్యం భూమి, జాగిర్ భూములు, దేవాలయం భూములు శిస్తు చేసుకుంటూ వారి స్వాధీనంలోనే ఉన్నాయి. ఇలాంటి భూములను అన్నిటిని సవరణ చేస్తూ భవిష్యత్తులో ఎలాంటి సమస్య రాకుండా రైతుకే సర్వహక్కులు ఉండేలా చర్యలు తీసుకొని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్, రామచంద్రారెడ్డి,రాంభూపాల్ రెడ్డి, కృష్ణ గౌడ్, శేఖర్ రెడ్డి, నరసింహ, సురేందర్ గౌడ్, గంగాధర్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ లో రెండో భాషగా సంస్కృతం ఉంటే తప్పేంటి'



**సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఏప్రిల్ 26:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్లో ద్వితీయ భాషగా సంస్కృతం ఉంటే తప్పేమిటని పలువురు వక్తలు ప్రశ్నించారు. ద్వితీయ భాషగా ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్, అరబిక్, ఫ్రెంచ్ భాషలు ఉంటే లేని అభ్యంతరం సంస్కృతం ఉంటే ఎందుకని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో తెలంగాణ సంస్కృత విద్యార్థి సంఘం, సంస్కృత భాష గురు శిష్య సంఘం ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడు నటరాజ్ మాట్లాడుతూ సంస్కృత భాషను వ్యతిరేకిస్తున్న తెలుగు ఉపాధ్యాయులకు సంస్కృత భాషను విద్యార్థులు చదువుకోవడం వలన ఏం ఇబ్బంది తలెత్తుతుందో చెప్పాలని సవాల్ చేశారు. విద్యార్థులకు సమాజంలో ఎలా బ్రతకాలో, పెద్దలతో మహిళలతో ఎలా ప్రవర్తించాలనేది సంస్కృత భాషా అధ్యయనంవలన తెలుస్తుందని చెప్పారు. మంచి విషయాలను చెప్పి సమాజంలో మంచి మార్గం వైపు సంస్కృత భాష నడిపిస్తుందని అభిప్రాయపడ్డారు. ద్వితీయ భాషగా ఇతర భాషలు చదువుకోవడంతో వాళ్లకు ఎటువంటి సమస్య లేనప్పుడు సంస్కృతం చదువుకోవడం వలన కలిగే బాధ ఏమిటో చెప్పాలని కోరారు. తాము కూడా తెలంగాణ విద్యార్థులమేనని, తాము తెలుగు భాషకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ద్వితీయ భాషగా ఇతర భాషలు ఉన్నట్లే సంస్కృతం ఉంటే బాగుంటుందని అన్నారు. వేములవాడలో సంస్కృత కళాశాల, ధర్మపురిలో సంస్కృత కళాశాల, యాదగిరిగుట్టలో సంస్కృత కళాశాల మరియు ఎస్వీఎస్ సంస్కృత ఓరియంటల్ కళాశాలను తెలంగాణ ప్రభుత్వమే నడిపిస్తుందని గుర్తు చేశారు. అందులో సంస్కృతంతో పాటు తెలుగు కూడా ఉందని చెప్పారు. తెలంగాణలో చదువుతూ సంస్కృతంలో ఎంఏ, బీఈడీ, పీహెచ్డీ చేసి నిరుద్యోగులుగా మిగిలి పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్కృత అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ పెన్నా మధుసూదన్ మాట్లాడుతూ సంస్కృత భాష కోసం అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. కుల, మతాలు, పదవులకు అతీతంగా సంస్కృత భాషను తెలంగాణలో కాపాడుకోవాలని అన్నారు. విద్యాలయాల్లో సంస్కృతం, తెలుగు ఉండటం వలననే మన ప్రాచీన భారతీయ సంస్కృతి నేటి తరం పిల్లలకు అర్థం అవుతుందని తెలుగు పండితులు తెలుసుకోవాలని సూచించారు. తెలుగు విద్యార్థులు ఈనెల 27న ర్యాలీ నిర్వహిస్తామన్నారో, అదేవిధంగా అలాగే సంస్కృత భాష సంఘం తరపున పది రోజుల్లో తెలంగాణ సంస్కృత శంఖారావం పెట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. శంఖారావం నిర్వహించే తేదీని సోమవారం ప్రకటిస్తామన్నారు. సంస్కృత భాషా ప్రేమికులందరూ కుటుంబ సభ్యులతో సహా ఈ శంఖారావానికి హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్కృత సంఘాల నాయకులు డాక్టర్ అవినాష్, విశ్వంబర, విశ్వరూపచారి, సరస్వతి, అనిల్, విష్ణు, మహేష్, కళ్యాణి, లక్ష్మణ్, పావని, అరుణ, నరేష్, సత్యం, సాగర్, సరేష్, కృష్ణ, పరమేష్, జక్కన్న నరేంద్ర, సౌమ్య, సురేష్, గణేష్ సుమన్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### టి ఎన్ జీ ఓ కాలనిలో శాంతి ర్యాలీ నిర్వహించిన కాలనీ వసూలు

## శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం,

గచ్చిబౌలిలోని టి ఎన్ జీ ఓ కాలనిలో . పెహల్గామ్ లో జరిగిన అమానుష ఘటనను ఖండించిన కాలనీ వాసులు కాలనీ లో శనివారం రోజు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని, దేశ ద్రోహులను వదలద్దని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## దక్షిణ భారతదేశంలో మరో కుంభమేళాగా నిర్వహించే రజత్తోత్సవ సభను విజయవంతం చేద్దాం.!

### పైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఊరు.వాడ కదులుదాం.! సభను విజయవంతం చేద్దాం.!

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి:** నెల 27న వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ మాటల కోసం అన్ని వర్గాల ప్రజలంతా ఆసక్తిగాఎదురు చూస్తున్నారని, కెసిఆర్ ఇన్నాళ్లు మౌనంగా ఉన్నారని ఇప్పుడు సభలో ఏం మాట్లాడతాడో తమకు ఏం భరోసా ఇస్తాడు అన్న ఆసక్తి ప్రజల్లో నెలకొంది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని రైతుల పంటలకు నీళ్లు ఇవ్వకపోవడంతో అవి పూర్తిగా ఎండిపోయాయని పండిన కొద్ది పంటను కొనక రైతులు తగులు పెట్టి నిరసన వ్యక్తం చేస్తూ మళ్ళీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారు అన్నారు. నాడు 14 ఏళ్ల ఉద్యమం చేసిన పదేళ్లపాటు అభివృద్ధి చేసిన నేడు 16 నెలల ప్రతిపక్షంలో ఉన్న తెలంగాణ ప్రజల కోసం బిఆర్ఎస్ పనిచేస్తుందని చెప్పారు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలి వెళ్లేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు

## భగవద్గీత కు, భారత నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు పై హర్షం...

### కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 30 ఎ ను సవరించి పాఠ్యాంశాల్లో భగవద్గీత ను చేర్చాలి...

### టి.వై.ఎం.ఎస్.ఈ.యు.రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్...



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి 26:** హిందువుల పవిత్ర గ్రంథం భగవద్గీత కు, భారత నాట్య శాస్త్రానికి యునెస్కో గుర్తింపు లభించడంపై హర్షం వ్యక్తం చేస్తూ, పాఠ్యాంశాలలో భగవద్గీత ను చేర్చాలని ప్రధాన మంత్రి కార్యాలయ న్యూఢిల్లీకి, జగిత్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించినట్లు టివైఎంఎస్ఈయు రాష్ట్ర శాఖ పక్షాన రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. అలాగే ఆర్టికల్ 30 ఎ లో సమానత్వం లోపించినదని అన్య మతస్థులు వారి వారి పాఠశాలల్లో వారి మతానికి సంబంధించినవి బోధించుకోవచ్చని హిందువులు మాత్రం తమ సనాతన ధర్మాన్ని బోధించుకోరాదని ఈ అసంబద్ధమైన ఆర్టికల్ 30 ఎ ను సవరించి పాఠశాలల్లో భగవద్గీతను ప్రవేశ పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు, సునితావిలియమ్స్ తొమ్మిది నెలలు అంతరిక్షంలో తమకు భగవద్గీత నే మనోధైర్యాన్ని నిలిపిందని ఆమే తెలిపారని, ప్రపంచ ప్రఖ్యాతి గాంచి శాస్త వేత్త ఐన్ స్టీన్ ఈ గ్రంథం ఆదర్శం అని అన్నారని, శ్రీకృష్ణుడు అర్జునుడికి బోధించిన ఉన్నత వ్యక్తి జీవిత సారం, ఉన్నతమైన జాతీయ జీవన విధానానికి, విశ్వశాంతికి మూలం ఈ భగవద్గీత అని పేర్కొన్నారు. లోకాసమస్తా సుఖినోభవంతు, సర్వేజనా సుఖినసంతు, మాధవ సేవగా సర్వప్రాణి సేవ, స్వీయ ఆరాధన సర్వ ఆదరణ అనే అచరణాత్మకతను తెలియజేసే సనాతన ధర్మానికి మూలమైన పవిత్రమైన గ్రంథం ఈ భగవద్గీత అని వినతి పత్రం లో పేర్కొన్నట్లు తెలిపారు.



## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే... జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 26:** వయోవృద్ధులైన కన్న తల్లి, దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని, జైలు శిక్ష, జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజన్ ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద దాఖలు అయిన కేసుల్లో కొడుకులు, కోడళ్ళను, కూతుర్లను ఆర్డీవో ముందు విచారణకు హాజరయ్యారు. విచారణల్లో పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామానికి చెందిన నల్లరాజిరెడ్డి, గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన ఈర్తి రాయమల్లు, జగిత్యాల పట్టణం లో వాణి నగర్ కు పల్లికొండ లక్ష్మి, గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామానికి చెందిన గుండేటి రాజేశ్వరి ల ఫిర్యాదులపై ఆర్డీవో విచారణలు జరిపారు. తమ కుమారులనుంచి పోషణ, వైద్య ఖర్చులు, ఆస్తులు తిరిగి ఇప్పించాలనే కేసుల్లో ఆవృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవో కు వినిపించారు. కొడుకులు, కోడళ్ళకు ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు. అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకుల, కోడళ్ల, కూతుర్ల వాంగ్మూలం లను విని సాక్ష్యాధారాలు పరిశీలించారు. అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి, నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి, తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకుల ను, కోడళ్లను, కూతుర్లను హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు, సంరక్షణకు ఆర్డీవో ఆదేశించారు. ఈ విచారణ లో ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కౌన్సెలింగ్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, నక్క ఇంద్రయ్య, చట్టం సెక్షన్ అసిస్టెంట్ పద్మజ, ఎఫ్.ఆర్.ఓ. కొండయ్య,తదితరులున్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన,,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



**వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 26:**చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అధ్వర్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మార్కెట్ సమస్యల పై వినతి పత్రం అందజేయడం జరిగింది.చౌటుప్పల్ మార్కెట్ యార్డులో దాదాపుగా 20 సం,,ల క్రింతం సుమారుగా 15000 లీటర్ల సామర్థ్యంగల వాటర్ ట్యాంకును నిర్మించడం జరిగినది. ఇప్పుడు ట్యాంకు రిపేరుకు వచ్చినది, రోజువారి రైతులు మార్కెట్ యార్డుకు ఎక్కువగా రావడం వలన నీరు కూడా సరిపోవడం లేదు. సుమారుగా 40000 లీటర్ల సమార్థ్యం గల వాటర్ ట్యాంకుతో పాటుగా బోర్వెల్ ను నిర్మించవలసిన అవుసరము ఉన్నది. దినదినము చౌటుప్పల మార్కెట్ పరిధిలోని పిల్లాయికాలువ వలన రైతులు ధాన్యం పంటను అధికముగా పండిచడం వలన మార్కెట్ యార్డుకు అధకముగా ధాన్యం వచ్చుచున్నది, మార్కెట్ యార్డులో ఉన్నటువంటి సి.సి. సరిపోవడం లేదు నూతనముగా సి.సి. నిర్మాణం చాలా అవుసరముగుచున్నది, మార్కెట్ యార్డులో గతములో వేసిన సి.సి. గుంతలు పడటం వలన అట్టి సి.సి.ని రిపేరు చేయవలసి ఉన్నది, చౌటుప్పల మార్కెట్ యార్డులో రైతు విశ్రాంతి భవనము లేక రైతులు చాల ఇబ్బందులు పడవలసి వస్తున్నందన, ప్రస్తుతము ఉన్న కార్యాలయ భవనమును రైతు విశ్రంతి భవనముగా మార్పుచేసి సిబ్బందికి, మార్కెట్ పాలకవర్గానికి నూతన భవనము నిర్మించవలసిన అవుసరము ఉన్నది, పరిశీలించి చౌటుప్పల మార్కెట్ యార్డులో రైతుల సౌకర్యార్థం నూతనముగా ఒక వాటర్ ట్యాంక్, బోరెవెల్, రైతులు ధాన్యం ఆరబెట్టుటకు నూతన సి.సి. నిర్మాణం, సి.సి. రిపేరు, నూతన కార్యాలయ భవన నిర్మాణం మంజూరికై తగు సిఫారసు చేయగలరని కోరారు. మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, బోయ వెంకట్, ఢిల్లీ చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు..

# సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి 26:** జగిత్యాల పట్టణం లో శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం నందు వెలసి యున్న మాతా ధన లక్ష్మిదేవి సేవలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో శుక్రవారం రోజున కుంకుమార్చన మరియు లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. మాతలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒకర్ని సెలెక్ట్ చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి అధ్వర్యంలో ఆశీర్వచనములతో సత్కరించడము జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు సమర్పించ బడును. అలాగే మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించ గలరు..మన దేవాలయము సప్తమ బ్రహ్మోత్సవములు 08.05.2025 నుండి 12.05.2025 వరకు జరుగును. అందులో భాగంగా 11.5.25 ఆదివారం రోజున అమ్మవార్ల కళ్యాణ మహోత్సవము జరుగును. తదనంతరం అన్న ప్రసాదం కలదు. మీరు పోసిన ఒడి బియ్యాన్ని అన్న ప్రసాదంలో వినియోగించబడును. దాని ద్వార మీవంతుగా మీరు కొంత మందికి అన్న ప్రసాదం పెట్టిన వారు అవుతారు. ఈ విధంగా ప్రతి శుక్రవారం రోజు సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుగు చుండును. దీనికి ఎలాంటి రుసుము లేదు. కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చ గలరు. మరియు రవాణా సౌకర్యం కలదు. అధిక సంఖ్యలో భక్తులు, మహిళా మణులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగర్, ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు మరియు మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, సాయి రాణి, విజయ, పద్మావతి, సుమన, దేవి, భారతి పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ సేవలు అభినందనీయం ఉత్సవ కమిటీ చైర్మన్ కు సన్మానం



**కాప్రా, వార్త మిర్రర్,ఏప్రిల్,25:** కీసరగుట్ట శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం గౌరవ అధ్యక్షులు చింత బాలయ్య గుప్తా,అధ్యక్ష కార్యదర్శులు బెలిదే రమేష్ గుప్తా, బచ్చు నగేష్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఉత్సవ్ కమిటీ చైర్మన్ రాయల శ్రవణ్ కుమార్ గుప్తా నేతృత్వంలో ఆరు రోజులు అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో ఘనంగా నిర్వహించారు. చివరి రోజు అమ్మవారి అభిషేకం,కుంకుమార్చన,120 మంది మహిళలతో అమ్మవారికి ఒడిబియ్యం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించినందుకు బ్రహ్మోత్సవాల కమిటీ చైర్మన్ రాయల శ్రవణ్ కుమార్ గుప్త, కన్వీనర్ సముద్రాల హరినాథ్ గుప్త,కో- చైర్మన్లను,కో- కన్వీనర్లను, సభ్యులను శ్రీ వాసవి ఆర్య వైశ్య సత్రం గౌరవ అధ్యక్షులు,అధ్యక్ష కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆరు రోజులపాటు అహర్నిశలు కష్టపడి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ఆర్యవైశ్యులతో పాటు భక్తులకు యాత్రికులకు సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం ప్రతినిధులు, మహాశివరాత్రి ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా

## వాస్తవాలను తెలుసుకోకుండా పోస్టులను ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

## జగిత్యాల డీఎస్పీ రఘు చందర్



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 26:** సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై, వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజులను ఫార్వర్డ్ చేయకూడదని, సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సోషల్ మీడియా విభాగం ప్రతి పోస్టు ను నిశితంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. కొందరు ఇతర దేశాలలో ఉంటూ సోషల్ మీడియాలో ఏం చేసినా తమకేం కాదన్న ధీమాతో సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు పెడుతున్నారని.. అలాంటి వారిపైనా కేసులు నమోదు చేసి లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి పాస్ పోర్టులు, వీసాలను కూడా రద్దు చేయించొచ్చని చెప్పారు. ఇప్పటికే ఇలాంటి పోస్టులను వాట్సాప్ మరియు ఫేస్బుక్ ల ద్వారా చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. కావున సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టుల పై ఎలాంటి అనుమానలు, సందేహాలు ఉన్న జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని ప్రజా భద్రత, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు శాంతి యుత జీవనం గడిపేల చూడడం జగిత్యాల జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు.




## మావోయిస్టులపై కాల్పులు విరమించి చర్చలు జరపాలి లిమాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ ఏప్రిల్ 26:- (వార్త మిర్రర్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులపై కాల్పులు విరమించి చర్చలు జరపాలని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ ప్రజా సంఘాల ఐక్యవేదిక, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం కర్రెగుట్టపై డీఆర్జీ, సీఆర్పీఎఫ్, బస్తర్ఫైటర్స్ బలగాలను కాల్పులు విరమించి వెనక్కి రప్పించాలన్నారు. మధ్యభారతంలో అమాయకులైన వందలాది మంది ఆదివాసీలను కేంద్ర బలగాలు చంపడం నిలిపివేయాలన్నారు. మావోయిస్ట్ పార్టీ కాల్పులు విరమించి చర్చలకు సిద్ధమైనందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలు జరపాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు, సీహెచ్.సుధాకర్రెడ్డి, ప్రజాసంఘాల ఐక్య వేదిక నాయకులు రామయ్య, టిటిఎఫ్ నాయకులు కస్తూరి ప్రభాకర్, ముస్లిం విద్యావంతుల వేదిక కన్వీనర్ మౌజంహుస్సేన్, కిరణ్మయి, సీపీఐఎంఎల్ నాయకులు జ్వాలా వెంకటేశ్వర్లు, డాక్టర్ జే.రాజు, డిటీఎఫ్ నాయకులు భిక్షమయ్య, తెలంగాణ ఉద్యమ నేత నారాయణరెడ్డి, హఫీజ్, పాల్గొన్నారు.



## 2018 బ్యాచ్ పిహెచ్డీ విద్యార్థుల పరిశోధన గడువును సంవత్సరకాలం పొడగించాలి.

### బిబిపిహెచ్డీ పరిశోధక విద్యార్థులు

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 26:** 2018 బ్యాచ్ పిహెచ్డీ పరిశోధక విద్యార్థుల పరిశోధన గడువును సంవత్సరకాలం పొడగించాలి అని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రజా వ్యవహారాల సలహాదారుడు కె. కేశవరావు కు వినతి పత్రం అందజేసిన పీహెచ్డీ పరిశోధక విద్యార్థులు.ఈ సందర్భంగా డి.బి.ఎస్ ఏ రాష్ట్ర కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్ మాట్లాడుతూ కరోనా కాలంలో రెండు సంవత్సరాల కాలం వృధా అయ్యింది.మరొకవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఫెలోషిప్స్ లేక యూనివర్సిటీలలో చదువుతున్న మొదటి తరం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అగ్రవర్ణ పేద విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున 2018 బ్యాచ్ పిహెచ్డీ విద్యార్థుల పరిశోధన గడువును సంవత్సరకాలం పొడిగించి విద్యార్థుల విద్యా భవిష్యత్తుకు తోడ్పాటును అందించాలని పేర్కొన్నాడు.కార్యక్రమంలో డి.బి.ఎస్ ఏ రాష్ట్ర కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్, పీహెచ్డీ పరిశోధక విద్యార్థులు నాగరాజు క్రాంతి, అరుణ్, వెంకన్న ,మహేష్ ,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## నేను ఈ దేశ కోడలును..ఇక్కడే ఉండనివ్వండి

**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్ర దాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం దాయాది పాకిస్తాన్ విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం విదితమే. వాటిలో భాగంలో భారత్లో ఉంటున్న పాకిస్తానీలను ఈ నెల 27 నాటికి దేశం విడిచి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. విదేశాంగ మంత్రిత్వశాఖ. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన కూడా విడుదల చేసింది. పాక్ పౌరులకు జారీ చేసిన వీసాలు అన్నీ ఈ నెల27తో రద్దు అవుతాయని ఎంఇఎ తెలిపింది. అయితే, మెడికల్ వీసాలపై ఉన్నవారికి మాత్రం 29 వరకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో పాక్ జాతీయురాలు సీమా హైదర్ను దేశం నుంచి బహిష్కరిస్తారని వార్తలు వచ్చాయి. దీనిపై సీమా హైదర్ తాజాగా స్పందిస్తూ ఒక వీడియో విడుదల చేసింది. 'నేను పాకిస్తాన్ తనయను. కానీ ఇప్పుడు భారత కోడలిని' అని ఆమె తెలిపింది. తనకు పాక్ వెళ్లే ఉద్దేశం లేదని, ఆ దేశానికి తనను పంపవద్దని, భారత్లోనే ఉండేందుకు అనుమతించాలని సీమా ప్రధాని నరేంద్ర మోడీకి, యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్కు విజ్ఞప్తి చేసింది. 2023లో తన ప్రియుడు సచిన్ మీనాను వివాహం చేసుకున్నప్పుడే తాను హిందు మతాన్ని స్వీకరించినట్లు- ఆమె గుర్తు చేసింది. దాయాది పాక్పై భారత్ అంతటా వ్యతిరేకత ఉన్నప్పటికీ సీమా హైదర్ను దేశంలో నివసించడానికి అనుమతిస్తారని ఆశిస్తున్నానని ఆమె తరఫు న్యాయవాది ఎపి సింగ్ చెప్పారు. సీమా హైదర్ భారత పౌరుని పెళ్లాడి, ఒక కుమార్తెకు జన్మ ఇచ్చిందని ఆయన తెలిపారు. అందుకే ఆమె పాక్ పౌరురాలు కాదని, భారత్ను విడిచి వెళ్లవలసిన అవసరం ఉండకపోవచ్చునని న్యాయవాది అన్నారు. కాగా, పాకిస్తాన్కు చెందిన సీమా హైదర్ ఆన్లైన్లో పబ్జి గేమ్ ద్వారా పరిచయమైన యుపికి చెందిన సచిన్ మీనా కోసం తన నలుగురు పిల్లలతో కలసి 2023 మేలో కరాచీ నుంచి భారత్కు వచ్చిన విషయం విదితమే. ఆమె దేశ సరిహద్దు దాటి అక్రమంగా భారత్లోకి అడుగుపెట్టి, ఆ తరువాత ప్రియుని పెళ్లాడింది. ఆ దంపతులు ఇప్పుడు గ్రేటర్ నోయిడాలో నివసిస్తున్నారు.

## మస్కిటో కాయిల్ పొగతో ఊపిరాడక బాలుడు మృతి

**హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్లో విషాద ఘటన జరిగింది. దోమలు ఎక్కువగా ఉండడంతో ఇంట్లో పరుపు మీద దోమల కాయిల్ పెట్టి పడుకున్నారు. అయితే ఆ దోమల కాయిల్ దురదృష్టవశాత్తూ కిందపడడంతో పరుపుకి అంటుకోవడంతో దట్టమైన పొగలు వ్యాపించాయి. ఊపిరాడక రెహమాన్(4) అనే బాలుడు మృతి చెందాడు. మరో బాలిక ఫాతిమా (5) పరిస్థితి విషమంగా ఉంది. బాలికను నీలోఫర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దోమల కాయిల్స్, ఇతర మందులకు కొత్తలో కాస్త ఫలితం ఉంటు-న్న ఆ తర్వాత వీటికి అవి అలవాటు- పడిపోతున్నాయి.